శ్రీరామచంద్ర గ్రంథమాల — పంచమ పుష్పము

శ్రీ ర స్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

# ఆత్మబోధ

అను

## వేదాంత గ్రంథము



ముముక్షుజనతారకం బగుసటుల

శ్రీ రెడ్డి వెంకటసుబ్రహ్మణ్య గురువర్యులచే

రచింపబడి

శ్రీ కర్రి నారయ్య, శ్రీ ముళ్ళపూడి గంగరాజు గార్ల

ద్రవ్యసహాయముచే ప్రచురింపబడియె.

కాపీ రైటు]

[వెల : 10 అణాలు

శ్రీరస్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

శ్రీరామచంద్ర గ్రంథమాల పంచమ పుష్పము.

# ఆత్మబోధ

అను

వేదాంత గ్రంథము

★

ముముక్షుజనతారకం బగునటుల

శ్రీ రెడ్డి వెంకటసుబ్రహ్మణ్య గురువర్యులచే

రచింపఁబడి

శ్రీ కర్రి నారయ్య, శ్రీ ముళ్లపూడి గంగరాజు గార్ల

ద్రవ్యసహాయముచే ప్రచురింపఁబడియె.

Scanned with CamScanner

అన్ని హక్కులు గ్రంథకర్త గారివి

కాపీరైట్

రాజమండ్రి అవంతి ప్రెస్‌నందు ముద్రింపబడి

రెడ్డి వెంకటసూర్యనారాయణపరబ్రహ్మం అండ్ సన్సు వారిచే

ప్రకటింపబడియె.

T. P. No. 616 Copies 500

మొదటి కూర్పు 500

1947

# శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సుబ్రహ్మణ్య యోగీంద్రులు

జననము : రౌద్రినామ సం॥ర జ్యేష్ఠ శుద్ధ చతుర్థీ గురువారము. (26-5-1860)



శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం । వినాశాయచ దుష్కృతాం

ధర్మసంస్థాపనార్థాయ । సంభవామి యుగేయుగే॥ —భగవద్గీత.

# తొలిపలుకు


## ఆత్మబోధ

నేను బాల్యమునుండియు శ్రీమద్వేదాంతసారామృతపానపరవశులగు సాందీప శ్రీకృష్ణ శ్రీధర వేమన శివరామ దీక్షితాది సద్గురు పరంపరాగత ప్రభావాభిరాములగు జగద్గురు శ్రీశ్రీశ్రీ పాపయవిశ్వనాథావధూతస్వాములవారి పాదపద్మసన్నిధాన సన్నివాస సత్ప్రభావంబున దూరీకృత సకలదురితుండనై యాయోగిపుంగవునిచే నించుక బోధితుండనై తదీయగురువరస్నేహప్రవర్ధిత జ్ఞానదీపాంకురంబున నాకన్న యర్థంబు నామిత్రబృందంబునకుఁ దెలియంజేయుట యుక్తంబనియెంచి యస్మద్గురుకటాక్షలబ్ధానుభవ విశేషంబుల నీగ్రంథరూపంబునఁ బ్రచురించినాఁడ. సజ్జను లిందలిసారమునే గ్రహింతురని నమ్ముచున్నాఁడను.

ఇట్లు

రెడ్డి వెంకటసుబ్రహ్మణ్యము.

శ్రీ శ్రీ శ్రీ బాపాంబా సుబ్రహ్మణ్య గురుదంపతులు.



జననము :
1860 సం॥రం.

జననము :
1873 సం॥రం.

Scanned with CamScanner

శ్రీసద్గురుమూర్తయేనమః

# ఆత్మబోధ

ఉ. మూషకవాహనున్ మధుర ♦ మోదకహస్తుని దంతివక్త్ర స
చ్ఛేషవిభూషనందనుని ♦ శ్రీకరకర్ణునిఁ జంద్రవర్ణునిన్
వాసవ బ్రహ్మవిష్ణ్వమర ♦ వందితపాదు సుధీసమేతు నేఁ
జేసెదు సత్కృతిన్ వినుతిఁ ♦ జేసి భజింతు నపారభక్తితోన్. 1

క. సరసిజ సంభవు రాణిన్
సరసిజభవజనకు రాణి ♦ శంకరు రాణిన్
స్థిరముగ నాత్మ నుతించియుఁ
గరములు ముకుళించి భక్తి ♦ కరముగఁ దలతుః. 2

ఉ. అడ్డములేని స్వాత్మ నన ♦ యమ్ము భజింతు ననాదిదేవు లో
దిడ్డిని వేగుఁ జుక్కవలె ♦ దీప్తిమెయి న్నెలకొన్న స్వామి! నిన్
రెడ్డివిధాత నందనుఁడ ♦ శ్రీకర సుబ్బయ నామధేయుఁడన్
దొడ్డతనంబుఁ జూపిమఱి ♦ దుష్కృతులెల్లను బాపవేడెదన్. .3

.గీ ఆత్మబోధను దెనిగించి ♦ యవనిజేశ
నీకు నర్పించి మ్రొక్కెద ♦ నిగమవినుత
వేగమే వచ్చిగైకొను ♦ విమలచరిత
రామ! కౌసల్య గర్భవా ♦ రాశి సోమ. 4

సీ. సరసిజాప్తకులీన ♦ షడ్వర్ణయుక్తమా
నీ మంత్ర రాజంబు ♦ నెపుడుఁదలఁచి
సరసిజభవ రుద్ర ♦ సురయక్షకిన్నర
గరుడ గంధర్వాది ♦ ఘనులనెంచి

కమలసంభవు రాణి ♦ గరళకంఠుని రాణి
నాది నిష్ణునిరాణి ♦ నభినుతించి
సంస్కృత కవులను ♦ సన్నుతిఁ గావించి
మఱి యాంధ్రకవుల స ♦ న్మహిమనెంచి

గీ. ఆది శంకర రచితమౌ ♦ నాత్మబోధఁ
జూచి యానందవార్ధిలోఁ ♦ జొచ్చినపుడు
తెనుఁగు సేయంగఁబూనితిఁ ♦ దేటగాను
భద్రగిరివాస సీతేశ ♦ భవవినాశ. 5

గీ. ధరణిలోపల పామర్తి ♦ పురమునందు
నవతరించిన బ్రహ్మాన్న ♦ కాత్మజుండ
సుబ్బరాయాఖ్యనామంబు ♦ సుస్థిరముగఁ
దాల్చి యీ కృతి సేతు నే ♦ ధైర్యమెసఁగ. 6

క. సర్వశరీర విహారికి
సర్వావస్థాస్వరూప ♦ సాక్షికి హరికిన్
సర్వగుణాతీతునకును
నిర్వాణద హరికి రుక్మి ♦ ణీనాథునకున్. 7

వ. నిత్యమంగళ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన యాత్మబోధ యను నీ గ్రంథంబునకుఁ గథాక్రమంబెట్టి దనినఁ దొల్లి యధ్యాత్మ వేదియు లోకపురుషుండును బరమహంసయుఁ జతుష్షష్టి విద్యా విశారదుండును, హఠలంబికా రాజయోగ పురుషుండును, సకలోప నిషదర్థ భాష్యకారకుండును, బ్రహ్మానందయోగ సారస్వానుభూతి తత్పరుండును, నిరంతర సమాధినిష్ఠుండును, బ్రహ్మవిద్వరిష్ఠుండును నయిన యాదిశంకరాచార్యస్వాములు షణ్మతోద్ధారకులై షణ్మ తంబులు నియమించి, యేబదియాఱు దేశంబులయందు విజయంబు

నొంది, బౌద్ధులైన నిరీశ్వరవాదుల నిర్మూలంబుఁ జేసి చనుదెంచు చుండుట విని, సకల విద్యావిశారదుండును, మహా కవీశ్వరుండును, గాళీప్రసన్నుండును నైన కాళిదాసు సకల విద్వజ్జన పోషకుండైన భోజమహారాజు సమీపంబున కరుదెంచిన నమ్మహారాజు కాళిదాసు నిరీక్షించి యో విప్రోత్తమా! మన పండిత సంప్రదాయము నేటితో లయమునొందు సమయంబు సంభవించె. ఈ సన్యాసి సకల దేశంబుల యందును విజయంబు నొంది, శూన్యవాదుల నిర్మూలంబుఁ జేసి మన కడ కరుదెంచె. ఇమ్మహామహుఁడు మహా ప్రభావసంపన్నుఁడుగా నా మనంబునకు గోచరంబగుచున్నది. ఇతనిని నిగ్రహించుటకు వ్యాసాది మహాకవులకైనను శక్యంబుగాదు. అని నామనంబు డోలాయమానంబై యుండె. నాకేయుపాయంబును దోచకుండె ననినఁ గాళిదాసిట్లనియె.

ఓ మహారాజా! అట్లు చింతింపఁ బనిలేదు. దేవీ కటాక్షము వలన నతనిని నిగ్రహించెదనని చెప్పి వెంటనే దేవీయాలయంబునకుఁ జని "నమోభక్త సురతరులత్తే దేవిలలితే హేరాజ రాజేశ్వరి బాలాత్రిపురసుందరి మాంపాహి పాహి" యని ప్రార్థించిన లోకమాతయైన భవానీదేవి శుద్ధ సత్వసంపన్నయుఁ బద్మ పత్ర విశాలాక్షియుఁ బూర్ణ చంద్రాననయు రజతవస్త్రధారిణియు వజ్రవైడూర్య మరకత గోమేధిక పుష్యరాగాది నవరత్న కౌస్తుభానేక భూషణాన్విత యునై ప్రసన్నంబై వెన్నెలఁబోలు చిఱునవ్వుతోఁ గాళిదాసుం జూచి యిట్లనియె. ఓ పుత్రకా! నీవు నన్ను ప్రార్థించిన కారణంబేమి? యనినఁ గాళిదాసు మెల్లన సాష్టాంగ నమస్కారంబుఁ జేసి యిట్లనియె. తల్లీ! యెవఁడో మహాయతీశ్వరుం డట. సకల విద్యావిశారదుండఁట, మహాయోగ పురుషుండఁట. అదియునుంగాక సర్వ

దేశంబుల యందును విజయంబుఁ గైకొనెనట. అతని జయింప మా వాక్కులయందు నివసించి యోడిపోకుండునటుల వరంబు దయసేయుమని ప్రార్థించిన నప్పార్వతి యిట్లనియె. ఓహో! నీ కుదయించిన బుద్ధి యుత్తమంబై యుండదు. మిక్కిలి యపాయంబు నకు హేతువగును. అదియునుంగాక నీకు నేను దల్లినిగదా! అమ్మహానుభావుండు నీకుఁ దండ్రియని యెఱుంగుము. భోజభూపతి యును నీవును నామహాత్ముని పాదపద్మముల సన్నిధికి వెడలి సాష్టాంగ నమస్కారంబుఁ జేసి యే విద్యయందు సందేహంబుగలదో యా సందేహంబు లన్నియును నాయనవలనఁ దీర్చుకొండనిన వారట్లు చేసిన శంకరుండిట్లనియె. ఓ కాళిదాసా! మీరేమతంబులో నున్న వారు! అనినఁ గాళిదాసది విని మీరే మతము సర్వోత్తమమని సెలవిచ్చెదరో యా మతమే యంగీకరింపఁగలవారమని ధైర్యంబుగా నుత్తరం బిచ్చిన నతండాలోచనా తత్పరుండై యద్వైతంబుకంటె నుత్తమ మార్గం బన్యంబు లేదని సెలవిచ్చినఁ గాళిదాసుండు తన సంశయములన్నియుఁ దీర్చుకొన నిశ్చయించి యాచార్యునితో నిట్ల నియె. స్వామీ! శ్రుతి శాస్త్రార్థచోదితములైన కర్మ, భక్తి, యోగ, వైరాగ్యములు, సద్యోముక్తి ప్రదము లగునా? కావా? యివి గాక వేఱొండు ప్రభావంబు గలదా? నా కెఱిగించి త్వరితంబుగా మోక్షం బొసంగి రక్షింపుమని ప్రార్థించిన శిష్యునకు శంకరా చార్యుం డిట్లనియె. 8

మ. శ్రుతి శాస్త్రార్థసుకర్మతత్పరత నీ • క్షోణీతలం బందు న
ప్పుతితంబుల్ పెకలించి భక్తులకు ప్ర • జ్ఞానంబు వాటిల్లఁగా
నతులంబౌ పరమాత్మబోధయను ని • య్యధ్యాత్మగ్రంథంబు పూ
ర్ణత బోధింపగఁ జాలునింక సుత నా • న్యాభ్రాంతి నీకేటికిన్. 9

వ. అయ్యా మోక్షమునకుఁ దపస్సు యోగము పురశ్చరణ మొదలగు సాధనము లనేకములుండ నీ యాత్మబోధ మాత్రమే ముఖ్యసాధన మని చెప్పనేలయని యడిగిన నందులకుఁ జెప్పుచున్నారు. 10

మ. అరయన్ మంత్రము యోగముం దపము న♦త్యాసక్తిఁ గావించినన్
గరమున్ జ్ఞానము సంభవించి తుది మో♦క్షావాప్తిఁ బొందించు న
య్యురవౌ జ్ఞానముఁ బోలదేదియును నూ♦హింపంగ నెట్లన్న నీ
ధర పాకం బెటు లగ్ని లేక యగునో♦ తత్త్వజ్ఞ చింతింపుమా. 11

వ. కర్మాజ్ఞానంబులకు విరోధంబు లేమింజేసి కర్మలు అజ్ఞానమును నివర్తింపఁ జేయంజాలవని చెప్పుచున్నారు. 12

మ. వినుమీ లోకములో నవిద్యయనఁగన్ ♦ విశ్వంబె యోచింపఁగా
ననుమానం బిక నేల? దృశ్యచయమె ♦ ట్లజ్ఞానమో యట్లె యీ
ఘనలోకాంతరభూతకర్మ మరయం ♦ గామ్యార్థమైయొప్పు భూ
జనకర్మంబులు లెస్సయంచు దలపం ♦ జాలింపుమో పుత్రకా. 13

వ. అయ్యా! ఆత్మ ప్రతిశరీరమందును బరిచ్ఛిన్నుఁడై భిన్నుఁడుగానే యున్నట్లు కనఁబడుచుండగా నేకత్వ మెట్లు ఘటించునసినఁ జెప్పుచున్నారు. 14

మ. అరయన్ సృష్టిని నాత్మ భిన్నమను వా ♦ క్యార్థంబు యోచింపఁగా
దరిలేనట్టి యవిద్య,, కల్పితతనూ ♦ ధర్మాదుల భ్రాంతిచే
మఱితాఁదోచునుగాని, తత్త్వమను చి ♦ న్మాత్రాఖ్యదర్శంబుచే
హరణంబొంది యొకండుగా వెలుగు న ♦య్యాత్మ్యుండు తేజంబునన్.

వ. అయ్యా! ఆత్మ యొక్కఁడేనని సెలవిచ్చితిరి. ఆత్మను తెలిసికొనెడు జ్ఞానమును మఱియొక వస్తువుండగా నాత్మ యద్వితీయుం డెట్లగునని శంకరాగాఁ జెప్పుచున్నారు. 16

మ. ధర నజ్ఞానప్రభూతకార్యములు తా ♦ దాత్మ్యాభిమానంబునన్
జిరకాలంబున జ్ఞానయోగమున ని ♦ శ్చింతాత్ముఁడై యజ్ఞతల్
హరణంబొందిన కారణంబునను నా ♦ యజ్ఞానముం బోవఁగాఁ
బరిశుద్ధాచ్యుత బ్రహమున్మఱియుఁ దాఁ ♦ బ్రఖ్యాతిగాఁ దేలునా
నురుకాలుష్యజలంబు నిండుగుక్రియ ♦ నూహింపుమో పుత్రకా.

వ. ప్రత్యక్షముగా నెల్లవారిచేతను ననుభవింపఁబడుచున్న యీ సంసారము మిక్కిలి యసత్తని చెప్పుట కెట్లు కూడుననిన స్వప్నదృష్టాంతముచేత దీని యసత్స్వభావమును దెలియఁజేయుచున్నారు. 18

మ. అరయన్ స్వప్నమునొందు మానవుఁడు దా ♦ నాశ్చర్యమగ్నాత్ముఁడై
స్థిరభావంబున నమ్మఁగాని పిదపన్ ♦ జెద్దు మ్మసత్యంబుగా
గుఱియోచించినభంగి సర్వమును దాఁ ♦ గూర్మిన్ విమర్శింపగా
నురు దుర్జ్ఞానభవాంధకారముఁ దా ♦ నూహింపలేనట్టు లీ
పరమబ్రహ్మముఁ బొందు జీవునకు న ♦ ప్రాకృత్యమో పుత్రకా. 19

వ. జగత్తు మిథ్యయని మఱియొకదృష్టాంతముచేతఁ జెప్పుచున్నారు. 20

ఉ. చిత్తవికల్పభ్రాంతమునఁ ♦ జెచ్చెర శుక్తియె వెండి బోలుగా
నిత్తఱి యాప్రకారమున ♦ నీజగమంతకు నేదిమూల మా
సత్తు నసత్స్వరూపముగ ♦ సాక్షిగ దా పరికించినంత నా
చిత్తము శూన్యమై ప్రకృతిఁ ♦ జెందక బ్రహ్మముదోచు నర్భకా. 21

వ. కనబడుచున్న ప్రపంచజాలమంతయు బ్రహ్మమునందె యజ్ఞానముచేతఁ గల్పింపబడి యున్నదని చెప్పుచున్నారు. 22

చ. పరమపదంబు బైలెయను ♦ బ్రహ్మమునందున భ్రాంతిచేత నీ
ధరముఖపంచభూతములు ♦ దామరసోద్భచ్క్రలాది దేవతల్
మఱిమఱిదోచుఁ, దోచినను ♦ మంతనమందొకరీతిఁ జూడు నీ
కరమరలేల పుత్ర! యొక ♦ కాంచనమేగద సర్వవస్తువుల్. 23

వ ఈ చెప్పిన యర్థమునే యాకాశదృష్టాంతముచేత స్పష్టము చేయుచున్నారు. 24

ఉ. ఆకసమొక్కటే యమరి • యంతటఁ దా గృహకుడ్యపాత్రలన్
బ్రాకటదృష్టిఁజూడఁ బలు • భంగులఁ దోఁపని రీతిగాను నీ
లోకము లోన జీవుఁడను • లోభవిదృష్టి హరించినంతలో
శ్రీకరమైనబ్రహ్మ మెద • శేషము నొందఁగదా సుతాగ్రణీ. 25

వ. దృశ్యమైన ప్రపంచమంతయు నీశ్వరునియందే యుత్పత్తి స్థితి లయములు పొందుచున్నదని చెప్పుచున్నారు. 26

చ. అరయఁగ నీటిబుగ్గలు న • నంత విధంబుగ నుద్భవించి సు
స్థిరమగు రూపమందుచును • జెచ్చెరఁ జూచుచు నుండగానె యే
కరణిహరించి యేకముగఁ • గాంచగ నైక్యము నొందినట్లు నీ
సరసిజసృష్టిజాతగుణ • జాలములన్నియు నెంచిచూడ నీ
పరమపదంబు లై లెయను • బ్రహ్మమునందు లయించుసూనృతా.

వ. అయ్యా! సర్వదేహములయందును బ్రాహ్మణత్వాది జాతులలో గ్రుచ్చబడియున్న యీశ్వరునికి నిత్యము కత్త్వ మెట్లు కల్గుననగాఁ జెప్పుచున్నారు. 28

చ. రసము స్వభావమై యమరు • రాజితసత్ఫలతోయమందు నా
రసమును ఛాయ వర్ణగుణ • లక్షణ లక్షిత సర్వరూపముల్
పొసగ ననంతభేదములఁ • బోడిమి దోచిన రీతిగాను నా
పసఁగన వాస్తవంబు నను • భ్రాంతి వికల్పనలేదు చూడగఁ. 29

వ. ఆత్మకు నజ్ఞానముచేత ననగా భ్రమచేతఁ గల్పింపబడిన శరీరములు మూడు గలవని చెప్పుచున్నారు. 30

ఉ. ఆరయఁ బంచభూతములు • నాత్మను జూడ నొకొక్కభూతమే
కోరికతోడ నైదులుగఁ • గూర్మిని భాగములయ్యెగాన నీ

ధారుణియాదిగాఁ గలిసి • తత్త్వపరీవృతదేహమయ్యెగా
నేరి సుతాగ్రగణ్య మతి • యొప్పఁగఁ ద్రుంచుము కర్మజాలముల్.

వ. సూక్ష్మదేహమును జెప్పుచున్నారు. 32

గీ. ఇంపుమీరఁగ జ్ఞానక • ర్మేంద్రియములు
ప్రాణపంచక ధీ మనో • వ్రాతమనెడి
సప్తదశ సంఖ్యతోనున్న • సాక్షినరసి
సూక్ష్మదేహంబుగాఁ గను • సూరివినుత. 33

వ. మూఁడవదియైన కారణదేహమును జెప్పుచున్నారు. 34

ఉ. ఉన్నదటంచు వెండియును • నొప్పఁగ లేదని గాంచ నియ్యెలన్
బన్నుగ నేమిదోచని స్వ • భావముతో విలసిల్లఁ జేయగా
నెన్నగ మాయరూపమన • నేర్పునఁ జూడగ దేహభ్రాంతిచే
నెన్నగఁ గారణాంగమని • యెంచుదు రార్యులు నేకబుద్ధితోన్. 35

వ. ప్రాణాది షడ్భావములను జెప్పుచున్నారు. 36

చ. అరయఁగఁ బ్రాణధర్మములు • నాకలి నంబువుఁగ్రోలుటెంచి సు
స్థిరముగఁ జిత్తధర్మమునఁ • జెల్లును మోహము శోకమొందుటల్
మరణము వెండియున్ జరయు • మట్టుగఁ జూడగ దేహధర్మనాఁ
నరయగ నిట్టి షట్కమున • కావలిబ్రహ్మము తానెయా సదా. 37

క. ఇన్నింటితోడ నాత్ముఁడు
బన్నుగఁ జేరుచును నుండు • స్ఫటికము నందున్
వన్నెల చీరెలచుట్టమె
యున్న విధముగానె భ్రాంతిఁ • నొప్పిన భంగిన్. 38

వ. అసంగుడైన యాత్మయొక్క స్వరూపము తెలియు రీతిఁ జెప్పు
చున్నారు. 39

ఉ. ఊకయుఁ దాఁడు చిట్టు మఱి • యొప్పుగఁ గూటము నైన బియ్య మీ
లోకములోనఁ గోరి ఘన • లోభము లేకను దంచిచూడఁగా
నూకయు నాది పై పొరయు • నొందక భిన్నము దోఁచినట్లు సు
శ్రీకర శుద్ధబ్రహ్మమునఁ • జెందవు దేహవికార ధర్మముల్. 40

వ. అయ్యా! అన్నమయాది కోశములయందు వ్యాపించి, యా యా
రూపముగానున్న యాత్మ యెల్లపుడును వానివలన విడువబడుట
యెట్లు కలుగుననగాఁ జెప్పుచున్నారు. 41

ఉ. ఆరయఁ బంచకోశముల • నావరణంబులు గూడియుంటచే
సారము నైన బ్రహ్మము న • సారముగా మదిఁ దోఁచు నెట్లనన్
నీలసితాది వస్త్రములు • నిష్కళమౌ స్ఫటికంబుఁ జేర్ప లోఁ
గూరిమితోడ నందులను • గూడినరీతినిఁ దోఁచు నర్భకా. 42

వ. అయ్యా! ఆత్మ యంతటను నిండియున్నాడని చెప్పుచున్నారుగదా!
అది నిజమయినపక్షమున నందఱికి నేలఁ గాన్పించడని శంకరాగాఁ
జెప్పుచున్నారు. 43

మ. అరయన్ నిర్గుణ బ్రహ్మమంతటను దా • వ్యాపించి నిండుండియుం
బరమాజ్ఞానపరీత దృశ్యజడ స • ద్బాహ్యేంద్రియవ్యాప్తి నీ
ధరణిం జూడఁబడండె యాత్ముఁడిక స • త్ప్రత్యక్షమెట్లంటివా
మఱియున్ రాగ విరాగ శూన్యమును స • న్మార్గంబునౌ బుద్ధిచే
నెఱుకం దోఁచబడుండు నెట్లనినఁ దా • నేకాత్ముఁడై యుండియున్
వర పంకేరుహమిత్రుఁ డద్దమునఁ దా • భాసిల్లునట్లుండడే. 44

వ. ఆత్మ దేహములోపలనున్నను దేహాదులుచేయు కార్యములకుఁ గర్త
గాకుండఁగ సాక్షిగానున్నాడని చెప్పుచున్నారు. 45

చ. తనదగు పట్టణంబునను • ధారుణినాథుఁడు సర్వసైన్యమున్
మనమున వ్యష్టిభావమును • మాని మహాకృప నేలు భంగి స

న్మనముగ నింద్రియాదుల స • మస్తవిధంబునఁ బ్రోచుసాక్షియై
ఘనముగనుండు నంచు కడు • జ్ఞానులు పల్కుదురయ్య పుత్రకా. 46

వ. ఇంద్రియములు మనోబుద్ధులు జ్ఞానము కలవిగానే కనబడుచున్నవి గనుక యవి యాత్మగుణము లేనాయని శంకరాగాఁ జెప్పుచున్నారు.

శా. ఈలోకాన సహస్కరద్యుతిని దా • నీక్షించి కార్యంబులఁ
గాలవ్యాపనచేయు మర్త్యునిగతిన్ • గానేంద్రియవ్రాత మా
మూలంబౌ పరమాత్మవస్తువును దా • పుంజేసి యీక్షింపగా
నాలోచింపగ నింద్రియాదులకు శు • ద్ధాత్మత్వ మెట్లబ్బు నిం
కేలా? యింద్రియవర్గమాత్ముఁడని నీ • వెంచంగ సత్పుత్రకా. 48

వ. ఆత్మవికారము కలవాడు కాడని చెప్పితిరి. ఎల్లప్పుడును వికారము కలవాడుగానే కనబడుచున్నాఁడు. ఇది యెట్లు సరిపడునని శంక రాగాఁ జెప్పుచున్నారు. 49

ఉ. వాయువశంబుచేత ఘన • వారిదముల్ పరుగెత్తుచుండ న
న్యాయపుభ్రాంతిహేతువున • నా శశియుం బరుగెత్తినట్లుగా
నాయెడఁ దోచుభంగిమటి • యచ్యుతుఁడయ్యును నంతరాత్ముఁడున్
గాయవికారచిత్తుల క • ఖండపరాత్పరుఁడైన యాత్ముఁడున్
ధీయుత కంపమొందిన గ • తిన్ గనుపించు వివేకశూన్యతన్. 50

వ. అయ్యా! నేను పుట్టితిని. బాల్యము మొదలయిన దశల ననుభవించితిని. నేను చూచుచున్నాను. మూర్కొనుచున్నాను. పుట్టించుచున్నాను. ఈ మొదలగు కార్యములు తనవిగా ననుభవించుచున్న యాత్మకు వికారములు లేవని యెట్లు నిశ్చయించవచ్చునని శంక రాగాఁ జెప్పుచున్నారు. 51

శా. బాధాహేతువులైన కర్మగుణముల్ • బాగొప్ప నూహింపగా
నాధారంబగు నాత్మయందు సతతం • బైక్యంబుగాఁ దోచునే

గాధల్ లేని యఖండబ్రహ్మమున న • జ్ఞానంబు లేనట్టులన్
శోధింపం బరమాత్మయందు గుణముల్ • శూన్యంబుసత్పుత్రకా. 52

వ. అయ్యా! కర్తృత్వభోక్తృత్వాదులు ఆత్మసంబంధములై నవిగానే స్పష్టముగా ననుభవింపబడుచుండగా నాత్మవి కావని చెప్పుటకు శక్యమగునా! యనిన నదియు భ్రమయని చెప్పుచున్నారు. 53

ఉ. తోయముకంప మొందనల • తోయజశత్రుఁడు కంపితాత్ముఁడై
జ్ఞేయముగాను దోచబడు • కేవల మా శశి తల్లడిల్లునా
మాయమనోవికారులకు • మర్మముతోచదు తెల్విలేమిచేఁ
బాయక తోచుచుండినను • బ్రహ్మమునొందవు దేహధర్మముల్. 54

వ. అయ్యా! ఇచ్ఛాద్వేషసుఖదుఃఖాది ధర్మములు ఆత్మసంబంధములైనవని వైశేషికాదులు చెప్పుచున్నారు కదా! ఎట్లు కాదనవచ్చునని శంకరాగాఁ జెప్పుచున్నారు. 55

చ. అరయగ రాగభోగములు • నత్యనురక్తి విరాగదుఃఖముల్
ఉరుతరబుద్ధి కల్పనల • నున్నవిధంబునఁ దోచుచుండెడున్
గరమగుసుప్తిఁ జెందినను • గానఁగరాక షికారధర్మముల్
హరణమునొంది శుద్ధమగు • నాత్మయె శేషమునొందు పుత్రకా. 56

వ. అయ్యా! పైన చెప్పిన లక్షణములన్నియు నాత్మయందు లేకుండిన నాత్మస్వభావ మెట్టిదిగా నుండును? అనిన జెప్పుచున్నారు. 57

ఉ. చక్కనికాంతి సూర్యునకు • శైత్యగుణంబును నంబురాశికిన్
నిక్కముగాను నగ్నికిని • నిండగు వేడిమి యెట్లు నైజమో
యక్కరణిం జిదాత్మునకు • నారయ సన్ముఖపంచకంబునుఁ
మక్కువతోడఁ జూచి యిఁక • మానకుమీ పరతత్త్వలక్ష్యముఁ.

వ. అయ్యా! ఆత్మవికారవంతుఁడు కాకుండిన నేను తెలిసికొనుచున్నాననను తెలివి యెట్లుకల్గునని శంకరాగా దెల్పుచున్నారు.

ఉ. శ్రీపరమాత్మయందు నల • శ్రీకర సచ్చిదఖండబుద్ధులన్
బ్రాపుగ రెంటినింగలిపి • ప్రాకృతయుక్త వివేకదృష్టిచే
లోపములెల్లఁ గూర్చుకొని • లోకమునన్ బరికించుఁ జెల్విచే
రూపములాది సర్వము ని • రూపణఁ జేయుచునుండుగాని రూ
పాపఁడ సర్వవృత్తులును • భ్రామికరూపములంచు నెంచుమా. 60

గీ. ప్రత్యగాత్మకు సచ్చిదా • పంచకంబు
నదియు నాభాసమేకాని • యాత్మకాదు
ఆ చిదంశయు బుద్ధియు • నమరఁగలిసి
యేకమై యాత్మయందున • నిన్నిగతులఁ
దోచుచుండును లక్ష్యంపు • తోడులేక
ఆత్మయందున వృత్తులు • నంటవెపుడు
కాన వృత్తులు కల్పితం • బేను చూడ. 61

వ. మఱియు నీ యర్థమునే స్పష్టముచేయుచున్నారు. 62

క. ఆరయఁ బరమాత్మకును వి
కారాహంకృతియు లేమఁ • గాంచగఁ భువిలో
నోరీ కుమార బుద్ధిని
నేరీతిని నైనగాని • యెఱుఁగుము దీక్షన్. 63

సీ. జీవరూపంబొచుఁ • జెలఁగు నహంకార
రూపమా జీవుఁడు • రూఢి సకల
మైన స్వాంతర్గత • మాయధర్మంబునే
మిక్కిలి దెలియుచు • నిక్కముగను
కర్తను భోక్తన • ఖండ ద్రష్ట నటంచు
వెండియు నాదని • వివిధగతుల
భ్రాంతిని బొందుచుఁ • బ్రాకృతబద్ధుఁడై
యున్నవాఁడే యగు • నూహఁజూడ

గీ. గాన బుద్ధిస్వరూప మ • ఖండ పరమ
సచ్చిదానంద పంచక • సాక్షిగాదు
అట్టులనిసను బోధింతు • నాత్మఁ జడము
యద్ది శేషించునది బుధు • లచలమనిరి. 64

వ. జీవుడు ఆత్మయొక్క ఆభాసయును, అహంకారమును, మిళితమైన స్వరూపముగా నూహించబడియున్నాఁడు. ఆ స్వరూపమునందు బుద్ధి వృత్తిరూపమైన అహంకారము జడమైనను ఆత్మయొక్క ఆభాస భాగము ఆత్మాతిరిక్తము గాదు. కనుక అట్టి ఆత్మాభిమానుఁడైన జీవుఁడు తాను ఆత్మాంశభూతుఁడై యుండును. అహంకారమేళనము చేత విమర్శలేనివాఁడై తనయందు దానే అన్యధర్మములను ఆరోపించుకొని భయపడుచున్నాడని చెప్పుచున్నారు. 65

ఉ. రాత్రియందు రజ్జువును • భ్రాంతిని జూచహియంచు లోపలన్
భీతిని బొందువానిగతిఁ • బెంపుగ బ్రహ్మముదానె యాచు నీ
భూతలమందు జీవుఁడనఁ • బూర్ణవివేకముచేతఁ జచ్చి నెం
జాతము నొందుగాన వివ • శత్వము నొంది గుహూక్తిచే నను
స్యూతమునైన బ్రహ్మమెదఁ • జూడలయించును జీవధర్మముల్. 66

వ. అయ్యా! మనోబుద్ధ్యాదులు ఆత్మకు మిక్కిలి సమీపమందుండియు నాత్మ నెట్లు కనుగొనక యున్నవనినఁ జెప్పుచున్నారు. 67

ఉ. జ్యోతి సమస్తగేహముల • సొంపుగఁదా వెలుగొంది యందుఁ బ్ర
ఖ్యాతిగ నున్నవస్తువులఁ • గాంతికరంబుప వెల్గు వస్తుస
ద్వ్రాతము దీపకాంతిగని • వన్నెను నెట్టులఁ గాంచుచుండు నా
రీతినె యింద్రియాదులకు • లేదు పరంపదనామమంచు స
త్ప్రాతహృదంతరాళమునఁ • బొనడఁగించియు బ్రహ్మమొందవే. 68

వ. అయ్యా! బుద్ధ్యహంకారాదులు ఆత్మను దెలిసికొనలేని యెడల

నాత్మబోధ విషయమై యింద్రియ సంబంధముగాక మఱియొక
జ్ఞానము కావలెను గదా: లేదని చెప్పుచున్నారు. 69

మ. స్వతహాయాత్ముఁడు జ్ఞానరూపుఁడగుటన్ • స్వాత్మీయవీక్షింపఁగా
నతులంబా నిక నొందు జ్ఞానము సదా , యాపేక్షలేదెంను స
ద్ద్యుతియా దీపపుకాంతిఁ జూచుటకునై • జ్యోత్యుత్పనంబేల నీ
గతి వీక్షించి గురూక్తలబ్ధమునఁ జి • త్ఖంబ్రహ్మమై యుండుమా. 70

వ. అయ్యా! ఇంద్రియములు ఆత్మను కనుగొనలేవాయెను. మఱి యొక జ్ఞాన మక్కరలేదాయెను. మఱియు నాత్మజ్ఞాన విషయమై యెద్దియో యొక యుపాయముండవలెను. ఆ యుపాయ మెద్దియసిన జెప్పుచున్నారు. 71

శా. అరయన్ సర్వశరీరముల్ మఱియు నీ • యాంతర్య బాహ్యములు
స్థిరవాని ర్వదినాల్గు తత్త్వములు చి • న్నేత్రాది వర్ణంబులుం
బరయుగ్మంబునఁ గోర్కె గల్గి మఱి స • ద్భావంబు లో నిల్పుచుం
గరమా నేతియు నేత్యటంచు శ్రుతి • వక్కాణించె శుద్ధంబుగా
ధరణిన్ వేగహాత్తోఽస్మి సోహమనినః • ద్ధాత్మార్థముంబొందుమా.

వ. అయ్యా! ఆత్మస్వరూపజ్ఞానవిషయమందు ననాత్మస్వరూప మిట్టిదని తెలిసి దానిని త్రోసివేయకనే యాత్మజ్ఞానము కలుగదు. ఎలాగనిన రజ్జువునందు భ్రాంతివలన నారోపింపబడిన సర్పమును త్రోసివేయక యది రజ్జువను జ్ఞానమెట్లు కలుగదో యాలాగుననే యాత్మజ్ఞానమును గలుగదని చెప్పుచున్నారు. 73

గీ. దేహమాదిగఁ గల్గెడి • దృశ్యమెల్ల
బుద్బుదంబును నెప్పుడు • పోలియుండు
సకల దృశ్యంబులకుఁ బైన • సాక్షియగుచు
వెలుగు బ్రహ్మమె నేనని • తెలియవలయు. 74

వ. ఈ ప్రకారము పరమాత్మయొక్క స్వరూపబోధ గలిగిన తరువాత నా బోధ స్థిరముగా నిల్చుటకు మననము చేయురీతిఁ జెప్పుచున్నారు. 75

శా. ఈ దేహంబుసకలంబు నేను సతతం, బేర్పాటుగా నుంటచే
భేదాభేదము లింద్రియాదులును నే • నీనాద్యహంవృత్తియుం
గాదాచిత్కమటంచు నెంచుటయు • దుష్కర్మాది వర్గంబులున్
వేదాంతంబగు నాత్మనంటవుగదా • వేయేల చర్చింపగాన్. 76

మ. మనమున్ లేమిసజేసి శోకములు దు • ర్మాత్సర్య రాగాదులా
యనుమానంబును భ్రాంతి ప్రీతియు భయం • బా కామవర్గాదులున్
ఘనప్రాణంబును బుద్ధి చిత్తమహమున్ • గాలంబు భూతంబుతో
యనుమానంబును లేక సర్వమును నా • కంటైన లేదంచు నీ
ఘనబుద్ధిం బరికింప వేదమిటు వ • ర్ణించెనో పుత్రకా. 77

వ. శిష్యుడు గురుప్రసాదమువలన ననుభవంబునకు వచ్చిన యర్థమును నా గురుసన్నిధిని వివరించి చెప్పుచున్నాడు. 78

మ. మునుపే నిర్గుణుఁడ న్నిరామయుఁడనే • ముక్తాత్మరూపుండగా
మనమున్ దోషమదోషమున్ గుణములా • మాయాదిచిత్రంబులున్
జనితంబౌ నల లింగదేహము సహా • చర్చింప లేకుంటచే
ఘన పూర్ణాచల నిర్వికల్పయుత చి • త్తం బ్రహ్మమేతిన్ గుఱిన్. 79

వ. ముందుచెప్పిన హేతువులచేఁ బరమాత్మస్వరూపమును దెలిసికొంటి నని శిష్యుడు చెప్పుచున్నాడు. ఆ పరమాత్మ స్వరూపము ఎటువంటి లక్షణములతోఁ గూడుకొన్నదనగాఁ జెప్పుచున్నారు. 80

మ. భూతాకాశము రీతి విశ్వమున సం • పూర్ణంబునై లోవెలిన్
బూతంబై యచలంబునై వరమునై • పుణ్యప్రదేశంబునై
యాతంకాదులులేనిదై ప్రబలమై • యాకారశూన్యంబునై
ఖ్యాతి భ్రాజిత కేవలాత్మకమునై • గన్గొంటినో దేశికా. 81

వ. మఱియుఁ దన స్వరూపమునే తెలియఁజేయు చున్నాఁడు. 82

శా. నిత్యంబై పరిశుద్ధమై పరమమై • నిర్వాతదీపంబునై
సత్యంబై పరమాత్మమై యజమునై • సాక్షిత్సుఖాకారమై
యత్యంతాద్వయ సర్వపూర్ణమదియై • యాధారభూతంబునై
సత్యం జ్ఞాన మనంత రూపశ్రుతికే • సారాంశమై యొప్పెడిన్. 83

వ. బ్రహ్మస్వరూపానుసంధానమందు సాధన నియమములనుఁ జెప్పు చున్నారు. 84

సీ. విజనస్థలమునందు • విమలుఁడై కూర్చుండి
రాగంబులెల్ల వి • రాగపఱచి
యభిలాషలెల్లను • నణఁగించి సతంబు
నింద్రియగణముల • నోపణంచి
బ్రహ్మమందే నిల్చి • భ్రాంతులు దెగటార్చి
పరిపూర్ణమగు బయల్ • ప్రాకనేర్చి
మొద్ది యొక్కటియాచు • నేకమై యున్నదో
యదియుఁ దానగుచు • మోదాబ్ధిదేలి

గీ. అట్టి యానందమాత్మను • ననుదినంబు
లక్షణముఁజేసి యాత్మలో • లక్ష్యముంచి
యున్నవారికి సతతంబు నుర్విలోన
నియమమిదియగు శ్రుత్యర్థ • నిగదితంబు. 85

వ. అయ్యా! దృశ్యమైన ప్రపంచ మాత్మకంటె నతిరిక్తమైన పదార్థముగాఁ గనబడుచుండగా నాత్మఁడొక్కఁడను భావన యెట్లు స్థిరపడుననినఁ జెప్పుచున్నారు. 86

మ. అమలాంతఃకరణంబుచేతఁ గడు స • ద్వ్యార్థంబునా దృశ్యమున్
భ్రమచే బ్రహ్మమునందుఁబుట్టి మఱియున్ • బ్రహ్మంబునన్ జేరుగా

సమమై శుద్ధమునైన బుద్ధి నిలనీ • సారాంశమునుంగాంచి యే
భ్రమనైనన్ మదిఁజేరనీక గుఱిచే • బ్రహ్మంబు లక్షింపుమా. 87

వ. పరమాత్మను దెలిసికొనుమనియు వర్ణాశ్రమాదులు భ్రాంతి కల్పితమనియు దెలిసికొనువాఁడె పరిపూర్ణజ్ఞానానంద స్వరూపుఁడై యుండునని చెప్పుచున్నారు. 88

గీ. రూప వర్ణాదికంబెల్లఁ • ద్రోసిపుచ్చి
సచ్చిదానంద రూపుఁడౌ • సాక్షి నేనె
యనుచు దెలిసినవాఁడెపో • యాత్మవిదుఁడు
గురుని కరుణను దెలియునా • గుట్టులెల్ల. 89

వ. అయ్యా! తెలిసికొనువాఁడు, తెలియబడునది, తెలివియని జ్ఞానము ఎప్పుడును త్రిపుటియుక్తమై యుండగా ఏకత్వభావన యెట్లుగలుగునననినఁ బరమాత్మయం దట్టిభేదము లేదని చెప్పుచున్నారు. 90

గీ. తెలియబడునది జ్ఞేయమౌ • ధీరవర్య
అరయఁ దెలియుట కిలలోనఁ • బరికరంబు
జ్ఞానమనిపల్కి రార్యులు • చక్కఁగాను
దెలిసికొనువాని జ్ఞాతగాఁ • దెలియు మనఘ. 91

గీ. త్రిపుటిభేదంబులెల్లను • దెలివిచేత
నరసిచూచిన యాత్మను • నంటవెపుడు
సచ్చిదానంద రూపియై • సాక్షియగుచు
వెలుఁగు నేకంబుగా నాత్మ • విశ్వమందు. 92

వ. ఈ రీతిగాఁ బరిశుద్ధాత్మ స్వరూపము నెఱిఁగినవానికిఁ బ్రత్యక్షఫలము చెప్పుచున్నారు. 93